



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
అక్టోబర్ 14, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




చీఫ్‌విప్‌గా 'పట్నం' నియామకం

## రాజ్యాంగ విరుద్ధం

మండలి చైర్మన్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీని
ప్రభుత్వ చీఫ్‌విప్‌గా ఎలా నియమిస్తారు
మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం



మహారాష్ట్ర మాజీ మంత్రి

## బాబా సిద్దిఖీ హత్య

ముంబైలో కాల్చి చంపిన
ముగ్గురు వ్యక్తులు..
కుమారుడి కార్యాలయం
వద్ద ఉండగా ఘటన
తమ పనేనన్న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్



డీయూ మాజీ ప్రొఫెసర్

## సాయిబాబా కన్నుమూత


ఢిల్లీ: ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, ఉద్యమకారుడు, రచయిత, విద్యావేత్త జీ.ఎన్ సాయిబాబా కన్నుమూశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. నక్సల్స్‌తో సంబంధాలున్నాయనే ఆరోపణలతో గతంలో సాయిబాబాను అరెస్టు చేశారు. దాదాపు 9 ఏళ్లపాటు ఆయన జైల్లోనే గడపాల్సి వచ్చింది. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే అభియోగాలపై 2014లో మహారాష్ట్ర పోలీసులు సాయిబాబాను అరెస్ట్ చేశారు. సాయిబాబా కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేసింది. 2017లో గడ్చిరోలి కోర్టు నిందితులకు జీవితఖైదు విధించగా.. ఆయన నాగ్‌పూర్ జైల్‌లో శిక్ష అనుభవించారు. అనంతరం

(మిగతా 2వ పేజీలో)

## జాతీయ రహదారిపై వాహనాల వరద

టోల్ ప్లాజాల వద్ద భారీగా బారులు.. పంతంగి, కేతేపల్లి వద్ద కిక్కిరిసిన వాహనాలు

హైదరాబాద్‌కు జనం తిరుగుపయనం.. దసరా పండుగ ముగియడంతో నగరానికి





## రానున్నది గ్రీన్ పవర్ యుగం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ప్రణాళికలు

మంత్రులు పొంగులేటి, తుమ్మలతో కలసి బయోమాస్ పవర్ ప్లాంట్ ప్రారంభం

అశ్వారావుపేట: ప్రపంచంలో రానున్నది గ్రీన్ పవర్ యుగమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రూ. 36.50 కోట్లతో నిర్మించిన 2.5 కేవీ బయోమాస్ పవర్‌ప్లాంట్‌ను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కలసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు, వంట చెరుకును మండించకుండా జలవిద్యుత్, పవన విద్యుత్‌తోపాటు గ్రీన్ పవర్ యుగం రాబోతోందని చెప్పారు. కాలుష్యం లేకుండా ప్రకృతిలోని వనరుల సహకారంతో విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఇందుకోసం రాష్ట్రంలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్టుల కింద సోలార్ విద్యుత్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తామని భట్టి తెలిపారు. పైలట్ ప్రాజెక్టు పరిధిలోని రైతులకు సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని, రాబోయే ఆరేళ్లలో 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యం లక్ష్యంగా

(మిగతా 2వ పేజీలో)



## సొంతూరిలో సీఎం దసరా సంబరాలు

సీఎం హోదాలో తొలిసారిగా
కొండారెడ్డిపల్లికి వచ్చిన రేవంత్‌రెడ్డి

కొడంగల్: సీఎం రేవంత్‌రెడ్డి దసరా పండుగ సందర్భంగా శనివారం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో పర్యటించారు. ముఖ్య మంత్రి హోదాలో తొలిసారి స్వగ్రామానికి వచ్చిన రేవంత్‌రెడ్డికి అడుగడుగునా పూలు, డప్పు వాయిద్యాలు, బతుకమ్మలు, కోలాటాలతో గ్రామ స్తులు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల నడుమ దసరా వేడుకలు జరుపుకొన్న సీఎం రేవత్‌రెడ్డి అందరినీ పలకరిస్తూ గ్రామస్తుల్లో పండుగ సంబురాన్ని రెట్టింపు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి హెలీకాప్టర్‌లో చేరుకున్నారు. కొండా రెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి తన ఇంటి నుంచి

(మిగతా 2వ పేజీలో)





# కాప్రా సర్కిల్ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు

**కాప్రాలో కాంగ్రెస్ ఖతం.. సీనియర్లకు విలువలేదు**

**జంపు జిలానిలకే పెద్ద పీట.. ప్రతి డివిజన్లో కార్యకర్తల నిరుత్సాహం.. రేవంత్ మాటలు నీటి మూటలేనా**




కాప్రా,వార్త మిర్రర్ : కాప్రా సర్కిల్ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు తారస్థాయికి చేరుకున్నాయి.పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా దశాబ్దాల కాలం పాటు పార్టీని నమ్ముకుని ఉన్న అసలైన సిసలైన నాయకులకు,కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవితకాలం తామంతా జెండాలు మోస్తూ జై కొట్టాల్సిందేనా అని ప్రశ్నిస్తున్నారు.ఎప్పటికప్పుడు పార్టీలు మారే వాళ్లకు పెద్దపీట వేస్తూ పదవులు కట్టపేడుతుంటే తాము చూస్తూ ఉండాల్సిందేనా అని నిలదీస్తున్నారు.అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పనిచేసిన ఏ ఒక్క నాయకులు, కార్యకర్తలను విస్మరించేది లేదని,ప్రతి సందర్భంలో వారికి ప్రాధాన్యత ఉంటుందన్న విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ విస్మరించి వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాప్రా సర్కిల్లో కాంగ్రెస్ పార్టీని కతం చేయడానికి కంకణం కట్టుకున్నారా అని వారు నిలదీస్తున్నారు.సీనియర్లకు ఎలాంటి విలువ లేదని, జంపు జిలానిలకై పెద్దపీట వేస్తున్నారని సర్కిల్లోని ప్రతి డివిజన్లో నాయకులు,కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారని నాయకులు వాపోతున్నారు.నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి మేడ్చల్ మార్కెట్ కమిటీ ప్రకటనతో వీధిన పడుతున్నాయి.మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకటనపై మేడ్చల్ లో నాయకులు,కార్యకర్తలు సమావేశమై తీవ్ర స్థాయిలో వ్యతిరేకించిన విషయం విధితమే.మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా చర్లపల్లి డివిజన్లో మొన్నటికి మొన్న పార్టీలోకి వచ్చిన వ్యక్తికి ఇవ్వడం పట్ల తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీని నమ్ముకుని తన్నులు తిని,కేసుల పాలై ఎన్నో ఇబ్బందుల పాలైన అసలైన శిశలైన కార్యకర్తకు గుర్తింపు లేదన్నారు.మొన్నటికి మొన్న జరిగిన అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు,కార్యకర్తలు తమ తమ జేబులోంచి లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి గెలుపు కోసం కృషి చేస్తే ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి ఇదేనా వారికి ఇచ్చే గుర్తింపుని వారి ప్రశ్నిస్తున్నారు.చర్లపల్లి డివిజన్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు లేనట్టుగా జంపు జిలానులకు అవకాశం ఇస్తే తామేమి చేయాలని వారు ప్రశ్నిస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు ఆ వ్యక్తి డివిజన్ అధ్యక్షుడు,ఇప్పుడు మేడ్చల్ కమిటీ డైరెక్టర్.పార్టీలు మారే ఊసరవెల్లిలకే అవకాశం ఇచ్చుకోండి తామే వేరే దారి చూసుకుంటాం అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోను వారి మార్కె.ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపికలను నియోజకవర్గ అధినాయకత్వం తమ తమ ఇష్టానుసారంగా వ్యవహరించిందని టిడిపి లోంచి వచ్చిన వ్యక్తికి అవకాశం ఇచ్చారని,పార్టీని నమ్ముకుని హార్డ్ వర్క్ చేసిన వారికి గుర్తింపు ఇవ్వలేదన్నారు. గతంలో బి బ్లాక్ అధ్యక్షుడిగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఉన్నప్పటి రోజులు బెటర్ అని నియోజకవర్గ పునర్విభజనలో కాప్రా నియోజకవర్గ ఏర్పడితే తమ సత్తా చూపిస్తామంటూ హెచ్చరిస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి మందుమల్ల పరమేశ్వర్ రెడ్డి రెండు సర్కిళ్లు రెండు కళ్ళ లాంటివని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్న మాటలను వారు గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పరమేశ్వర్ రెడ్డి కాప్రా లో కాంగ్రెస్ పార్టీని పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు.కాప్రా,చర్లపల్లి డివిజన్లు కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి వచ్చినా పార్టీ రోజురోజుకు పతనం దిశగా పయనిస్తుందంటున్నారు.ముఖ్యమంత్రి నుంచి నిధులను తెస్తూ ఏ బ్లాక్ డెవలప్మెంట్ కి పాటు పడుతున్నాడని,బి బ్లాక్ లో పార్టీని గాని డివిజన్ల అభివృద్ధిని గాని పట్టించుకోవడంలేదని తీవ్ర స్థాయిలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు విమర్శిస్తున్నారు.పార్టీ నాయకులను,కార్యకర్తలను విస్మరించిన ఏ లీడర్ బాగుపడిన చరిత్ర లేదని పరిస్థితి ఇలాగే కొనసాగితే కాప్రా లో కాంగ్రెస్ పార్టీ కనుమరువేనని అంటున్నారు.కాప్రా కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులపై స్థానిక నాయకులు,కార్యకర్తలు త్వరలో పిసిసి,రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయేందుకు సిద్ధమవుతున్నారు.

# జగిత్యాలలో ఉడిపి హోటల్‌పై కేసు

**మహిళ నిరసనతో చర్యలు**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 13 : జగిత్యాల పట్టణంలో ఒక ప్రముఖ హోటల్‌లో జరిగిన సంఘటన జిల్లా అంతట ప్రస్తుతం సంచలనం సృష్టిస్తోంది. గణేష్ భవన్ ఉడిపి హోటల్‌లో ఓ మహిళ ఇడ్లీ ఆర్డర్ చేసి తినే ప్రయత్నంలో దానిలో జెర్రీ కనిపించడం నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఇది ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆమె హోటల్ ఎదుట ఆందోళనకు దిగింది. ఈ సంఘటన స్థానిక ప్రజలను కలవరపెట్టడంతో పాటు హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్టోబర్ 13న ఉదయం దాదాపు పది గంటలకు ఒక మహిళ తన కుటుంబంతో కలిసి గణేష్ భవన్ ఉడిపి హోటల్‌కు వచ్చి ఇడ్లీ ఆర్డర్ చేసింది. ఆమె తన చిన్నపిల్లలకు ఆహారం అందించే ప్రయత్నంలో ఇడ్లీలో జెర్రీ కనిపించింది. ఈ ఘటనతో షాక్‌కు గురైన ఆమె హోటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిర్లక్ష్యం వలన తమ కుటుంబం ఆరోగ్యానికి ముప్పు వాటిల్లిందని ఆరోపించింది. “చిన్నపిల్లలు ఉన్నారు. వారు తింటే పరిస్థితి ఏమిటి?” అంటూ ఆమె హోటల్ యజమానికి ప్రశ్నలు సంధించింది.వివాదానికి కారణం మహిళా నిరసన చేయడం తో హోటల్ యజమాని సీతారాములు ఆమెకు సమాధానం ఇవ్వాలని ప్రయత్నించాడు. మొదట, జెర్రీ కాదని, అది కేవలం నల్ల దారం వల్ల తలెత్తిన సమస్య అని చెప్పిన యజమాని, తన మాటలకు కట్టుబడి ఉండలేక, ఇడ్లీని తన నోట్లో వేసుకుని చూడటానికి ప్రయత్నించాడు. అయితే, తాను కూడా జెర్రీ అని నిర్ధారించుకున్న తరువాత, హోటల్ యజమాని ఆ ఇడ్లీని ఉమ్మివేశాడు. ఈ చర్యతో అక్కడి ప్రజలు, కస్టమర్లు కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

**నిరసనలు పోలీస్ చర్య**

ఈ సంఘటన నేపథ్యంలో బాధితురాలు హోటల్ ముందు నేరుగా నిరసన చేపట్టింది. స్థానికులు కూడా ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళ రోడ్డుపై బైఠాయించి, హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యానికి చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు అక్కడి నుంచి వెళ్లబోమని సవాలు చేసింది. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యం ఇడ్లీలను బల్దియా ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా, బాధితురాలు మరియు ఇతర ప్రజలు అడ్డుకున్నారు. ఇడ్లీలను రోడ్డు మీదే పారవేసి, ఆరోగ్యంపై ఇలాంటి ప్రమాదాలు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోటల్ నిర్వహణలో క్లీన్ లైనెస్ మరియు క్వాలిటీ నియంత్రణ పూర్తిగా లేకపోవడంతో, ప్రజల ఆగ్రహానికి గురయ్యారు.

**చట్టపరమైన చర్యలు**

ఈ సంఘటనపై పట్టణంలోని ప్రజలు, ప్రత్యేకంగా ఆరోగ్యవర్గాలు, హోటల్ యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై వెంటనే స్థానిక మున్సిపల్ అధికారులు మరియు ఆహార సురక్షితత్వ విభాగం స్పందించి, హోటల్‌ను పరిశీలించి, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించడంలో విఫలమయ్యారని నిర్ధారించారు. మహిళ చేసిన ఫిర్యాదుతో, పోలీసులు హోటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. స్థానిక ఆహార మరియు ఆరోగ్య అధికారుల సహకారంతో, హోటల్‌ను తాత్కాలికంగా మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు.

**సమాజంలో స్పందన**

ఈ సంఘటన పట్టణంలో విశేష చర్చనీయాంశంగా మారింది. ప్రజలు తమ ఆరోగ్యం పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు సమాజంలో కలవరం రేకెత్తిస్తున్నాయి. ప్రజలు ఆరోగ్యానికి ఇబ్బందులు కలిగించే హోటళ్ళపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

**ముమ్ముందు చర్యలు**

హోటల్స్, రెస్టారెంట్లలో ఆహార నాణ్యతను నిర్ధారించడానికి కఠినమైన నియమాలు ఉండాలని, వాటిని పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్ ఆర్ బ్రదర్స్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 13 : చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండగ మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని, ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ ప్రజలు. మండల నాయకులకు ప్రజలకు, ప్రజాప్రతి నిధులకు, అధికారులకు శుక్రవారం ఒక ప్రక టనలో ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మ హిషాసురుని వధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ మనందరికీ ఆనందాన్ని అందించాలని కోరారు. అమ్మలు గన్న అమ్మ, మూలపుటమ్మ, ఆ పెద్దమ్మ దుర్గమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు



## రావణ దహనం,శమీ వృక్షం పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 13 వార్త మిర్రర్ : విజయదశమి పురస్కరించుకొని దేవరకొండ పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన రావణ దహనం గావించి శమీవృక్షం పూజ నిర్వహించి దేవరకొండ ప్రాంత ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అమ్మవారి కరుణతో ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు పండుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు,పట్టణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసర

## ఘనంగా విజయదశమి వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 13 : చౌటుప్పల్ పట్టణంలో శనివారం విజయదశమి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి భక్తులు ఆలయాల వద్ద వాహన పూజ చేసుకునేందుకు,పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాయంత్రం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మైదానంలో నిర్వహించిన రాంలీల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సప్త వ్యసన రాక్షసుడి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రంగుల వెదజల్లే బాణసంచా కాంతులు, సప్త వ్యసన దిష్టిబొమ్మ దగ్ధం తదితర కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై, కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆర్యవైశ్య సంఘం శ్రీ దుర్గా మాత అమ్మవారి మండపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా దసరా పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. కాగా దసరా పండుగ కావడంతో మద్యం,మాంసం అమ్మకాలు విపరీతంగా జరిగాయి. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, ప్రజాప్రతినిధులు మోదుగాల రమేష్ గౌడ్, పురపాలక ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...





## బీదరికాన్ని జయించి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన టేకులకోడ్ యువతి కె.అరుణకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాసంఘాల నాయకులు

**- కంతి అరుణకు శాలువాతో సన్మానించిన కోడంగల్ నియోజకవర్గ ప్రజాసంఘాల నాయకులు**

వికారాబాద్, అక్టోబర్ 13(వార్త మిర్రర్):

వికారాబాద్ జిల్లా కోడంగల్ మండలం టేకులకోడ్ గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కంతి పకిరమ్మ పకిరప్ప రజక దంపతుల కుమార్తె కంతి అరుణ విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించిన తనకు డిఎస్సీలో ఎస్జీటీ ఉద్యోగం సంపాదించిన విషయం తెలుసుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా కమిటీ శనివారం వారి గ్రామానికి చేరుకొని కంతి అరుణ,కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంచిపెట్టారు అదేవిధంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసిన వారిలో ఎంపిటిసి టేకులకోడ్ రాములు,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమేష్ బాబు,అన్నారం అధ్యక్షులు సాయిలు,టేకులకోడ్ నర్సింహులు ,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్ జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటయ్య ,టేకులకోడ్ వెంకటయ్య అడ్వకేట్, బస్వరాజు అడ్వకేట్, అంబేద్కర్ నూతన అధ్యక్షులు కుప్పగిరి సాయిలు,నాస్కంపల్లి గ్రామ అధ్యక్షులు చంద్రశేఖర్, కంతి అరుణ తాత నాయనమ్మ మల్కప్ప,పకిరమ్మ, గ్రామస్తులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇండో థాయిలాండ్ త్రో బాల్ ఇంటర్నేషనల్ టెస్ట్ సిరీస్ లో విజయం సాధించిన పంజాల వైష్ణవి




వార్త మిర్రర్,మల్కాజ్ గిరి:

బ్యాంకాక్ లో జరిగిన ఇండో థాయిలాండ్ త్రోబాల్ ఇంటర్నేషనల్ టెస్ట్ సిరీస్ లో మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన పంజాల వైష్ణవి విజయం సాధించారు. థాయిలాండ్ లోని బ్యాంకాక్ లో ఇండో థాయిలాండ్ ఇంటర్నేషనల్ 2024 సిరీస్ లో భాగంగా ఖాసీం బండిట్ యూనివర్సిటీ లో జరిగిన త్రో బాల్ పోటీలో థాయిలాండ్ జట్టు పై ఇండియా జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ క్రీడాకారులు పట్టుదలతో ఆడి కప్పును సాధించారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాల సాధించాలని పేర్కొన్నారు.



## ఏఈఈ ఉద్యోగం సాధించిన పొన్న వాసంతి కి సన్మానం రజక సంఘం ఆధ్వర్యంలో

స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 13(వార్త మిర్రర్)

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన పొన్న రేణుక రాజశేఖర్ దంపతుల కూతురు పొన్న వాసంతి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో బీటెక్ చదివింది.జనగామ జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చింది , ఉద్యోగం చేస్తున్న క్రమంలోనే ఏ ఈ ఈ జాబ్ వచ్చింది. పొన్న రాజశేఖర్ రేణుక దంపతులకు ఒక కుమారుడు కుమార్తె , కుమారుడు మైనింగ్ ఇంజనీరింగ్ చేసి చతిస్గడ్ రాష్ట్రంలో మైనింగ్ కంపెనీలో ఇంజనీర్ ఉద్యోగం చేస్తున్నాడు, కుమార్తె పొన్న వాసంతి అగ్రికల్చర్ ఇంజనీరింగ్ చదివి కోర్ట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఎన్నికై ఉద్యోగం చేస్తున్న క్రమంలో మళ్లీ ఉన్నంత ఉద్యోగానికై రాసిన ఏఏఈ పరీక్షల్లో ఎన్నికై సందర్భంగా ఈ సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనిషి పొన్న ఉపేందర్, పొన్నరవి, పొన్న మధు కుమార్ , ఎలిషాల రాజేశ్వర్,పొన్న వెంకటయ్య, పొన్న బిక్షపతి, పొన్న సత్యనారాయణ, పొన్న శేఖర్,పొన్న దుబాయ్ శీను, పొన్న రాజు,టెంట్ హౌస్ రమేష్,పొన్న రమేష్ రైల్వే, పొన్న రాజు, పొన్న పెద్దరాజు, పొన్న గౌతమ్, పొన్న జై చందర్, పొన్న రమేష్ డ్రై క్లీనింగ్,మచ్చ శ్రీను రైల్వే, పొన్న రాజు, నూతనకంటి కొండన్న, పొన్న రాజు,పొన్న నాగన్న, తదితరులు పాల్గొన్నారు



## నూతన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన వడకాపురం సత్య వంశీ ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించాడు. కాగ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు ప్రభుత్వ కొలువు పొందిన సత్య వంశీ ని ఘనంగా సన్మానించారు. పట్టుదలతో చదువులు రాణించి గ్రామం నుండి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించడం పట్ల ఆయనను సంఘ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు అయిండ్లేని రాజరెడ్డి, గుజ్జుల కిరణ్ రెడ్డి అంబల్ల భూమారెడ్డి, అయిండ్లేని కృష్ణారెడ్డి, బేతి మల్లారెడ్డి, కుర్మ వినోద్, సనోధ్, అయిండ్లేని రాజు, అయిండ్లేని భరత్, ఇద్దం మహిపాల్ రెడ్డి, అంబల్ల శశి, సూర సాయి కుమార్, చల్ల మహేందర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు సాధించిన యువతీ యువకులకు సన్మానము అభినందన సభ

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 13:( వార్త మిర్రర్)

ఉద్యోగరంగము లో విద్యావంతులు..మేధావులు సామాజిక రాజకీయ నాయకులందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ..సోదరులారాజివిజయదశమి (దసరా)తెలంగాణలో గొప్ప పండుగఈ ఉత్సవము పేరులోనే ఉంది విజయం సాధించడం కోసంసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన వారు విద్య, ఉద్యోగ, సేవా రంగాల్లో ఉద్యోగాలు సంపాదించిన వాళ్ళకి అదేవిధంగా అన్ని రంగాల్లో ఉద్యోగ నైపుణ్యత పొందిన నటువంటి వారికి సన్మాన కార్యక్రమం వారి తల్లిదండ్రులకు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించడం జరిగింది. విజయాలను వరించే రోజు మన మన విజయం కోసం కన్న తల్లి లాంటి ఈ గ్రామంలో పుట్టి ఈ 2024 సంవత్సరంలో డీఎస్సీ పంచాయతీరాజ్ పోలీస్ నీటిపారుదల శాఖ ఆరోగ్య శాఖ మరియు ఇతర రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలను సంపాదించుకున్న 25 మంది నారాయణపురం బిడ్డలను ఘనంగా సన్మానించడం జరిగింది. మునుముందు ఈ గ్రామం నుండి ఐఏఎస్ ఐపీఎస్ ఇతర ప్రభుత్వ సర్వీసులలో అత్యున్నత స్థాయిలో స్థానం సంపాదించాలని ఊరుకు గొప్ప పేరు తీసుకురావాలి పలువురు మాట్లాడుతూ చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సంపాదించుకున్న ప్రతి ఒక్కరు మాట్లాడుతూ తమ అనుభవాలను పట్టుదలను కష్టాలను వివరించడం జరిగింది. ప్రభుత్వ శాఖలలో మరియు ప్రైవేట్ రంగాలలో మరియు వైద్యరంగంలో విజయం సాధించిన ప్రతి ఒక్కరిని గ్రామ ప్రజల ఆశీర్వాదాలు తో సత్కరించడం జరిగింది. యువత తప్పుడు మార్గాలలో ప్రయాణించకుండా ఇష్టంతో చదివి ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలని చదివే అన్నింటికీ మూలమని ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందినవారు చెప్పడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా గ్రామములో మంచి సందేశాన్ని ఇచ్చిన వారయ్యారని పలువురు మాట్లాడుతూ చెప్పారు. మునుముందు ఇంకా కొనసాగించి యువతి యువకులకు ఉపాధి ఉద్యోగ మార్గాలు చూపే విధంగా సహకరించాలని కోరనైనది. సన్మానం పొందిన వారిలో గుర్రం చంద్రకళ చిలువేరు మౌనిక బొడ్డు పెల్లి



మాలతి దంటికి అనిత కిష్టం సురేష్ ఎస్ కే జానీ బేగం బొమ్మగొ ని శ్రీకాంత్ గౌడ్ బోయిని యాదగిరి చింతల చైతన్య వీరమల్ల రోహిత్ గుప్తా సిలివేరు అభినవ్ కుమార్ సిలివేరు ప్రణీత శిఖిలమెట్ల రాజు సురస్రవంతి. మె%శీ%గా గౌతమి ఇడుకు ల గాయత్రి నీళ్ల మహాలక్ష్మి మే ట్టు హర్షవర్ధన్ డాక్టర్ మారగోని వెంకటేశం గౌడ్. రాపర్తి వెంకటేశం గౌడ్ న్యాయవాది ఎర్రోళ్ల భూపాల్ న్యాయవాది బల్లెం ఉదయ్ కుమార్ న్యాయవాది రాచకొండ వెంకటేశ్వర్లు పాలమూరు హిమబిందు బోయిని వెంకటేశం ఆర్మీ బాకారం సురేష్ కుమార్ ఆర్మీ అఖిలపక్షం సంస్థాన్ నారాయణపురం నుండి వీరిని వీరి తల్లిదండ్రులను మరియు గ్రామ మాజీ సర్పంచులను గ్రామ పెద్దలను కళాకారులను ఘనంగా సత్కరించడం జరిగింది. అఖిలపక్ష నాయకులు. మందు గుల బాలకృష్ణ చిలువేరు అంజన్న సూరేపల్లి శివాజీ. తెలంగాణ బిక్షం వలిగొండ యాదయ్య ఉప్పరపోయిన నగేష్ రేవనపల్లి గోపాల్. గడ్డం యాదయ్య బద్దు ల యాదగిరి. మద్ది సంజీవ యాదవ్. ఉప్పర బోయిన యాదయ్య. ఉప్పల రాజయ్య. ఉప్పల నాగరాజు రాచకొండ గిరి ఎండి రహీ షరీఫ్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పోటీలలో అంబోజు అనిల్ కుమార్



యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 13(వార్త మిర్రర్):

మలేషియా కౌలానాపూర్ ఎం ఎస్ ఎన్ స్టేడియంలో జరిగే 36వ మలేషియా మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2024లో భువనగిరి వాసి అంబోజు అనిల్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ పాల్గొనడం జరుగుతున్నది ఇతను గతంలో సౌత్ కొరియా, థాయిలాండ్ దేశాలలో జరిగిన అంతర్జాతీయ పోటీలలో పాల్గొని అంతర్జాతీయ అనేక పతకాలు సాధించడం జరిగింది ఇప్పుడు మలేషియాలో జరిగే పోటీలలో విజయం సాధించాలని నేషనల్ మాస్టర్ అథ్లెట్ అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్ రాజేష్ చౌహాన్ అభినందించడం జరిగింది.



## దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 13

గ్రామంలో ప్రజలపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు రాయికల్ జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో గత కొన్ని రోజులుగా ఏ పండగ జరిగిన ఒక కులానికి చెందిన యువకులు గ్రామస్తులపై దాడులకు పాల్పడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. వారిని ప్రశ్నించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. పోలీసులు దాడులకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## స్కూల్ అసిస్టెంట్ లుగా నియమితులైన యువతులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ అక్టోబర్ 13:-( వార్త మిర్రర్) ఇటీవల విడుదలైన డిఎస్సి -2024 ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణం 28వ వార్డు కు చెందిన యాద కృష్ణవేణి, జైమిని సాయి కీర్తన స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఉత్తీర్ణులై నియమించబడ్డారు. వారిని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజి మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, 28వ వార్డు కౌన్సిలర్ సాదేఖ బేగం ఖాదర్ బాయ్ కార్యక్రమంలో ఎంఎన్ఆర్, సాగర్, అశోక్, శ్రీదేవి పాల్గొన్నారు.



## ఢీ కొట్టిన లారీ ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి చీఫ్ శంకర్

మిర్యాలగూడ అక్టోబర్ 13:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన యువకులు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా శనివారం రాయినీపాలెం గ్రామ శివారులో లో అశోక్ లీలాండ్ వాహనం వేగంగా, అజాగ్రత్తగా ఢీకొట్టడంతో బూర నాగయ్య(34) ఘటనా స్థలంలోనే మరణించారు. మరొకరు బూర సైదులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ సైదులును 108లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య స్రవంతి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసీసీ అధ్యక్షుడు కె.శంకర్ నాయక్ లు నాగయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గాయపడిన బూర సైదులుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె. బసవయ్య గౌడ్, నాయకులు వెంకటేష్ గౌడ్ ఉన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయానికి లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేసిన కమిటీ గౌరవ అధ్యక్షులు రంగినేని వెంకట్రావు వారి కుటుంబ సభ్యులు

ఎల్బీనగర్ 13 అక్టోబర్

శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా దసరా పండుగ రోజున ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు రంగినేని వెంకట్ రావు వారి కుమారుడు, రంగినేని అనూపు కుమార్ లు ఆలయ కమిటీ కి లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారని చైర్మన్ కే. లక్ష్మయ్య వెల్లడించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీకి లక్ష రూపాయలు విరాళంగా ఆలయ కమిటీకి అందజేసినందుకు లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ వారికీ దేవస్థాన పాలక వర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.



## కులగణనకై జీవో నంబర్ 18 జారీ పట్ల బిసి జెఏసి హర్షం

మిర్యాలగూడ అక్టోబర్ 13:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ బీసీ భవన్ ఆవరణలో శనివారం బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, బంటు సైదులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు 42 శాతం బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామని మాట ఇచ్చిన ప్రకారం సమగ్ర కులగలను చేపట్టే విధంగా జీఓ జారీ చేసినందుకు యావది బీసీ సమాజం హర్షం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జిఓ నంబర్ 18 ను విడుదల చేసిందన్నారు. సమగ్ర కులగణను ప్రణాళిక శాఖ ( ప్లానింగ్ డిపార్టుమెంట్ ) ద్వార 60 రోజుల్లో చేపట్టాలని జీఓలో స్పష్టంగా పేర్కొంది. కులగణనపై జీఓ విడుదల కావడం పట్ల బిసి సామాజిక వర్గాలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు సత్యం, రాపోలు పరమేష్, కోళ్ల సైదులు, దాసరాజు జయరాజు, తోట వెంకటేశ్వర్లు, అమృతం, రవి యాదవ్ చారి పాల్గొన్నారు..



## కిష్టంపేట లో ఘనంగా దసరా, దుర్గాదేవి శోభాయాత్ర ఉత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 13 జగిత్యాల జిల్లా రాయికల్మండలం కిష్టంపేట లో శ్రీ భవాని సేవా సమితి, శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్స వాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. విజయదశమి రోజున అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, జమ్మి గద్దెకాడ మరియు షమీ పూజ చేశారు. అనంతరం శమి ఆకును ఒకరికొకరు అందించుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నవారు పెద్దలకు, తల్లిదండ్రులకు శమి ఆకు ఇచ్చి వారి వద్ద నుండి ఆశీర్వాదాలు తీసుకున్నారు. సాయంత్రం అమ్మవారి శోభాయాత్రలో భాగంగా స్థానిక పాత గ్రామ పంచాయతీ వద్ద మరియు అంబేద్కర్ విగ్రహం వద్ద మహిషాసురుని సంహరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ సర్పంచులు, తంగేళ్ల రమేష్, జానా గోపి, మాజీ ఎంపిటిసి జానా గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ చింతలపెల్లి రాజేశ్వర్ రెడ్డి, నాయకులు సిరిపురం సత్తయ్య, తిరుమల శంకర్, చిలుక శ్రీనివాస్, జోగినిపల్లి తిరుపతి గౌడ్, కచ్చకాయల శేఖర్, బొంతల ఆదిరెడ్డి,వడ్ల రమేష్, టి. సత్యనారాయణ, జె.అశోక్, ఏ. రాజేశం, ఏ శ్రీనివాస్, ఏ హరికృష్ణ, పి.గంగాధర్, డా.మధు ఏ.లక్ష్మారెడ్డి, ఎన్.మల్లేష్,ఎన్.మహేష్, జి శ్రీనివాస్, ఎం రమేష్, సల్ల శంకర్, కే. రెడ్డి,ఏ.మనోజ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ సాయిబాబా కు అశ్రు నివాళులు అర్పించిన ప్రజా సంఘాలు

మిర్యాలగూడ ,అక్టోబర్:-13 (వార్త మిర్రర్) దేశంలో జాతుల, పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాంతం పోరాడిన ప్రొఫెసర్ జి, ఎన్ సాయిబాబా కు ఆదివారం పట్టణం లోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో చదువుకొని ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ గా ఎదిగి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడమే కాకుండా పేద ప్రజల హక్కుల కోసం పోరాడిన 90 శాతం వికలాంగుడైన వ్యక్తిని ఎటువంటి సాక్షాదారాలు లేని కేసులో ఇరికించి 9 సంవత్సరాలు నాగపూర్ జైల్లో అండర్ సెల్ లో బంధించి, తీవ్ర అనారోగ్యం చెంది శరీరంలోని ప్రతి అవయవం పాడై, ఇటీవల నిర్దోషిగా విడుదలైన సాయిబాబా జైల్లో ఉన్నప్పుడు జరిగిన అనారోగ్యం చెందటంతో నిమ్స్ హాస్పిటల్ లో వైద్య బృందం ఎంత ప్రయత్నించినా మరణించడం బాధాకరమని అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మరణానికి కారణం రాజ్యం, న్యాయ, పోలీసు వ్యవస్థల వైఫల్యానికి సూచిక అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సమాజ వేదిక బీసం రామయ్య, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, యుటిఎఫ్ నాయకులు బక్క శ్రీనివాస్ చారి, డి టిఎఫ్ నాయకులు గణేష్, జె వి వి సుదర్శన్, భారత్ బచావో నాయకురాలు ఉదయ, పాల్గొన్నారు.

## సాయిబాబా ది ముమ్మాటికీ హత్యనే



మిర్యాలగూడ అక్టోబర్ 13:-(నేను చావును నిరాకరిస్తున్నాను అన్న సాయిబాబాను రాజ్యంతో కలిసి చంపేసామని తెలంగాణ మట్టిమనిషి వెనేపల్లి పాండురంగారావు అన్నారు. సోషల్ మీడియాలో ఆయన తన ఆవేదన వ్యక్తం చేస్తూ తాను చనిపోతాడు ఆరోగ్యం బాగాలేదని గత పదేళ్లుగా వసంత చెబుతూనే వుందన్నారు.అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు మనందరం కలిసి చంపేశామన్నారు.చనిపోతాడని తెలిసి. జరిపిన కుట్ర. ఈ కుట్రలో అందరం బాగస్వాములమే నన్నారు సాయిబాబా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు.జాతుల సమస్యల మీద విసృతంగా పని చేశారన్నారు. గొప్ప మేధావి విద్యావంతుడు, బహుముఖ ప్రజ్ఞశాలి,బాహుభాషా పండితుడు,ఉద్యమం పత్రికా సంపాదకుడు,అన్ని ఆస్తిత్వ ఉద్యమాలకు వెన్ను ధన్నుగా నిలిచాడన్నారు.నల్లగొండ జిల్లాతో ఎంతో అనుబంధం వుందన్నారు.గతం లో ఉద్యమం పని మీద మిర్యాలగూడ మండలం ఆలగడపలో గడిపాడన్నారు. ఇప్పుడు కూడా ఆరోగ్యం బాగు కాగానే మళ్ళీ ఆలగడప కు రావాలనుకున్నాడన్నారు.ఆయన సోదరి భవాని పీపుల్స్ వార్ పార్టీలో నల్గొండ జిల్లా సభ్యురాలిగా పనిచేసి నాంపల్లి మండలం పసునూరు దగ్గర బూటకపు ఎదురుకాల్పుల్లో మరణించిందన్నారు. సాయిబాబా కాళ్ళు పూర్తిగా లేకున్నా తన కళ్ళు గొంతు లేనివాళ్లకు ఇచ్చాడన్నారు. శరీరం అంతా రోగాల మయమైనా ప్రజల గాయాల గురించే రాసాడు మాట్లాడాడు. బతికి వున్నప్పుడు కూడా తన శరీరాన్ని పూర్తిగా ప్రజలకే అర్పించాడని తన మరణ శరీరాన్ని కూడా వైద్య విద్యార్థులకు ఇవ్వమన్నాడన్నారు. సాయిబాబా వీరుడు ఎవరికి లొంగలేదు, శరీరం అష్ట వంకర్లు పోయినా దేనికి వంగలేదు. సాయిబాబాను కోల్పోవడ మంటే మనల్ని మనం కోల్పోవడమే.జోహార్ సాయిబాబా. సాయిబాబా ఆలో చనలు వర్ధిల్లాలన్నారు.



## ఆయుధ పూజ నిర్వహించిన పోలీస్ యంత్రాంగం

మందమర్రి అక్టోబర్ 13: వార్త మిర్రర్ ప్రతినిధి

విజయదశమి(దసరా) పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో స్టేషన్లోని ఆయుధాలకు ఆయుధపూజ నిర్వహించారు.ఈసందర్భంగా మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు మాట్లాడుతూ, ముందుగా పట్టణ ప్రజలకు అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కి వెండి కలిశం శంబులను బహుకరించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగరావు దంపతులు బహుకరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 13...శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో ఆలయ ఈవో భాస్కర్ రావు, ముఖ్య అర్చకులు నర్సింహా మూర్తి అయ్య గార్లకు మేడ్చల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు రేణుక దంపతులు ఐదు వెండి కలిష బులను స్వామివారికి బహుకరించారు. ఇందులో బాగంగా ప్రధాన అర్చకులచేత స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి దివ్య దర్శనం పొందడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల నర్సింగరావు రేణుక మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామికి వెండి కలిస శంభులను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామివారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని లక్ష్మీ నరసింహా స్వామిని వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు.

# గుర్తింపు సంఘం తీరు సరైనది కాదు

## స్ట్రక్చర్ సమావేశాన్ని కోల్పోయిన గుర్తింపు సంఘం



మందమర్రి అక్టోబర్ 13బీ వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి యూనియన్ కు కార్మికుల సమస్యలపై పట్టింపు లేదని, కార్మిక సమస్యల పరిష్కారానికి స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించకుండా, హంగు ఆర్భాటాలకు పోతున్న గుర్తింపు సంఘం తీరు సరైనది కాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట్ స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు విమర్శించారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచి, నేటికీ 9 నెలలు గడిచినా, సిఐటియు చేసిన పోరాటం మేరకు గత నెల సింగరేణి యాజమాన్యం రెండు సంవత్సరాలకే గుర్తింపు పత్రం ఇచ్చిందని, ప్రతి నెల రెండవ మంగళవారం ఏరియా స్థాయిలో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహిస్తామని సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు ఇచ్చినా, గెలిచిన సంఘం స్ట్రక్చరల్ సమావేశాలలో మాట్లాడాల్సిన కార్మిక సమస్యలపై పట్టింపు లేకుండా, యాజమాన్యం నిర్వహిస్తున్న బడా ఖానాను వ్యతిరేకిస్తున్నామం టూనే, కార్యక్రమాల్లో వేదికలపై ఉంటున్న తీరు సరైనది కాదని విమర్శించారు. ఇప్పటికే లాభాల వాటా విషయంలో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా విఫలమయ్యిందని, వారికున్న రెండు సంవత్సరాల కాలపరిమితిలో ఒక స్ట్రక్చర్ సమావేశాన్ని కోల్పోయారని, వెంటనే యాజమాన్యంతో కార్మిక సమస్యలపై స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఏరియాలో కాసీపేట గనులకు వెళ్లే రహదారిని బాగు చేయించడం, వీధిలైట్లు ఏర్పాటు చేయాడం, కేకే ఓసిపి క్వార్టర్ లేని కార్మికులకు ఇంటికిరాయి చెల్లింపు, కేకే-1 డిస్పెన్సరీలో పూర్తిస్థాయి వైద్యులతో పాటు రక్త పరీక్షలు నిర్వహించడానికి పాథాలజిస్టును నియమించి ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేయాడం, ఏరియాలోని అన్ని గనులపై కార్మికుల వస్తువులు భద్రపరుచుట కొరకు సేఫ్టీ లాకర్ల ఏర్పాటు చేయాడం, క్లర్కుల కొరకు కార్యాలయలలో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాడం, క్వార్టర్లలో ఉంటున్న ఇతరులను ఖాళీ చేయించడం, కార్మిక కాలనీలలోని రోడ్లు బాగు చేయించి, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో రిపేర్లు చేయించడం వంటి పెండింగ్ సమస్యలు అనేకం కలమన్నారు. అదేవిధంగా సర్ఫేస్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ చలికాలానికి ముందే గరం కోట్లు ఇప్పించాలని, కార్మికుల వివరాలన్నీ ఆన్ లైన్ చేసిన మేరకు కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ కొరకు ఐడి ప్రూఫ్ కోసం సంబదిత గని మేనేజర్ సంతకంతో కూడిన ఐడి ప్రూఫ్ ను ఆపివేయాలన్నారు. గత నెలలో అర్హులైన బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్ లుగా ఇస్తున్నామని చేసిన ప్రకటన మేరకు వెంటనే జనరల్ మజ్దూర్ లెటర్లు సైతం వెంటనే ఇవ్వాలని, కార్మికులపై పని ఒత్తిడి తగ్గించేలా చూడాలన్నారు. తదితర కార్మిక సమస్యలపై గుర్తింపు సంఘమైన ఏఐటియుసి సింగరేణి యాజమాన్యానికి ముందుగానే నోటీసు ఇచ్చి, ఈ నెలలో స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేసి, ఏరియా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు రామగిరి రామస్వామి, అలవాల సంజీవ్ , జడల ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# నల్ల నేలపై విప్లవ రాగాలు పలికించిన నేత గుండా మల్లేష్

## లారీ క్లీనర్ నుండి ఎమ్మెల్యే వరకు ఆయన ప్రస్థానం



మందమర్రి అక్టోబర్ 13: వార్త మిర్రర్ ప్రతినిధి నల్ల మీద పై విప్లవాల రాగాలు పలికించిన నేత, బెల్లంపల్లి శాసనసభ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే గుండా మల్లేష్ అని పలువురు సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. జిల్లాలోని తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఆదివారం గుండా మల్లేష్ 4వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ, ప్రజా సంఘాల ఘనంగా నిర్వహించారు. ముందుగా గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, తాండూర్ మండలం రేచని గ్రామంలో జన్మించిన ఆయన రాజకీయ అరంగేట్రం పోరాటాలతోనే ప్రారంభమైందని తెలిపారు. 1967-68లో బెల్లంపల్లిలో లారీ ట్రాన్స్ పోర్ట్ లో క్లీనర్ కం డ్రైవర్ గా పనిచేసి ఆయన వేతనాలు కొరకు జరిగిన ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అనంతరం కొద్ది రోజులు సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహించిన ఆయన సిపిఐ లో చేరి, పూర్తిస్థాయిగా పనిచేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పేదల పక్షాన అనేక భూ పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. అనాటి నుండి ఆయన ఊపిరి ఉన్నంతవరకు ఉద్యమాలే ఊపిరిగా పనిచేశారని కొనియాడారు. తొలిసారిగా 1978లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలై అనంతరం 1983, 1985,1994లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అదేవిధంగా 2009లో నూతనంగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గెలుపొందారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. సిపిఐ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాణిని ఢిల్లీలో బలంగా వినిపించారని, శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ వాదనను బలంగా వినిపించారని తెలిపారు. సిపిఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ లో చురుగ్గా పనిచేసిన ఆయన అంచలంచెలుగా జాతీయస్థాయి రాణించారన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గుండా మల్లేష్ అనేక బాధ్యతలు నిర్వర్తించారన్నారు. అసంఘటిత, సంఘటిత రంగ పోరాటాల్లో తనదైన పాత్ర పోషించారని, రైతాంగ సమస్యల సాధనకై ఆయన రాష్ట్రంలో అనేక జిల్లాలో జరిగిన పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా వ్యవహరించే ఆయన తన ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరి కష్టాలు తెలుసుకొని, అక్కడికక్కడే వాటిని పరిష్కరించేవారన్నారు ఎన్నికలయ్యాక పార్టీల. ఎన్నికలు అయ్యాక పార్టీల గురించి ఆలోచించవద్దని, ప్రజల సంక్షేమమే ధ్యేయం కావాలని చెప్పేవారని తెలిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన గుండా మల్లేష్ ఏనాడు హంగు అర్భాటాలకు పోకుండా అవినీతికి అమడ దూరంలో సాదాసీదా జీవనం గడపిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్మిక, కర్షక, గిరిజన, మహిళల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాడిన సిపిఐ నాయకుడు గుండా మల్లేష్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్, సిపిఐ అచ్లాపూర్ శాఖ కార్యదర్శి కోడిపాక భాస్కర్, తాండూర్ శాఖ కార్యదర్శి ఇందారపు రాజేష్, మాదారం 3 ఇంక్లైన్ శాఖ కార్యదర్శి వసాల నాగరాజు, ద్వారకపూర్ శాఖ కార్యదర్శి మిట్ట శ్రీనివాస్, మాదారం పట్టణ సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ, నాయకులు జహంగీర్, కొండు సాయికుమార్, చదువుల దుర్గమ్మ, కరవెన కళావతి, శంకర్, ఠాగూర్ శ్యాంసింగ్, సత్తయ్య, కంబాల రామయ్య, సంతోష్, గొగర్ల అంజి, కంబాల చందు లు పాల్గొన్నారు.

# చందంపేటలో కన్నుల పండుగ దుర్గాదేవి శోభాయాత్ర

### అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

### అమ్మవారి వెండికలశం ముక్కుపుడక వేలంపాట లో 7 లక్షల 60 వేలు



చందంపేట అక్టోబర్ 13 వార్త మిర్రర్ చందంపేట మండల కేంద్రంలో చందంపేట గ్రామ దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. గ్రామంలోని సెంటర్ నుండి తీగల చెరువు వరకు అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు.అమ్మవారి విగ్రహ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర మహిళల కోలాటలు, పిల్లల నృత్యాలు అందరినీ అలరించాయి.ప్రధానంగా నవదుర్గల అలంకరణ విశేషంగా అలరించింది. అమ్మవారి ఆశీస్సులతో, దాతల సహకారంతో, గ్రామ ప్రజల అండదండల తో శరన్నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.అదేవిధంగా దేవి శరన్నవరాత్రులు సందర్భంగా గ్రామంలో మొట్టమొదటి సారిగా అమ్మవారిని పెట్టినప్పటికీ యావత్ గ్రామ ప్రజలు సహకరించడం భక్తి భావంతో ఈ శరన్నవరాత్రులు అమ్మవారికి భక్తులు పూజలు అందించడం జరిగింది. శరన్నవరాత్రుల సందర్భంగా గ్రామంలో యువత భక్తి భావంతో 21 మంది అమ్మవారి మాలధారణ చేపట్టి నిష్ఠతో అమ్మవారికి పూజలు అభిషేకాలు నిర్వహించారు.అమ్మవారి శోభాయాత్ర సందర్భంగా గ్రామంలో నిర్వహించిన వేలంపాటలో చీరలు ముక్కుపుడక వెండి కలశం అన్ని కలుపుకొని మొత్తంగా 7 లక్షల 60 వేల రూపాయలు వేలంపాట ద్వారా వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో నిర్వహించిన వేలంపాటలో అమ్మవారి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీనీ 35 వేల రూపాయలకు, మహిషాసుర మర్దిని దేవి చీరను 55 వేల రూపాయలకు గ్రామానికి చెందిన మంద వెంకటేశం వేలం పాటలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూదేవీ సవరాత్రులు మహిళలకు ప్రత్యేకమని ఆ అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని అన్నారు. సవరాత్రులలో మహాశక్తికి ప్రతీకగా భావించే దుర్గామాతను పూజిస్తారనీ దుర్గాదేవిని ఆరాధించడం ద్వారా మనిషి జీవితంలోని అన్ని దుఃఖాలు తొలగిపోతాయని, జీవితంలో సానుకూలత, బలం చేకూరుతుందని నమ్మకం అంటున్నానే వారు తెలిపారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవారుతుందని, స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది అన్నారు. ప్రతి ఒక్కరు దుర్గా దేవి శరన్నవరాత్రుల భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని లోక క్షేమం కోసం పూజలు అభిషేకాలు అన్న దానాలు నిర్వహిస్తారని ఆ అమ్మవారి ఆశీస్సులు ఆశీర్వాదాలు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని వారు తెలియజేశారు. ఈ శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారి వద్ద గ్రామస్తులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఎన్నడూ కానీ విని ఎరగని రీతిలో అమ్మవారి వద్ద కోలాటాలు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## టెక్సాస్ లో ఘనంగా దసరా బతుకమ్మ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 13 అమెరికాలోని టెక్సాస్ లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, మరియు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టెక్సాస్ లో స్థిరపడిన భారతీయులు, భారత సంస్కృతి సంప్రదాయాల ప్రకారము వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ మహిళలు పురుషులు పిల్లలు ఆనందోచాల మధ్య దేవిని పూజించి, బతుకమ్మ ఆటలు ఆడారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 13 వార్త మిర్రర్ ::దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు వంగూరు మండల పరిధిలోని ముఖ్య మంత్రి స్వగ్రామం కొండారెడ్డి పల్లిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని అచ్చంపేట ఎమ్మెల్యే శ్రీ వంశి కృష్ణ ఎంపీ మల్లు రవి తో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్చం అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అమ్మవారి శోభయాత్ర

మందమర్రి అక్టోబర్ 13: వార్త మిర్రర్ ప్రతినిధి

తొమ్మిది రోజులుగా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ప్రతిష్టించిన దుర్గామాత మంటపాలలో నవరాత్రి పూజలు అందుకున్న దుర్గామాత అమ్మవారి నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా మండపాలలో ప్రతిష్టించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.అంతకముందు ఆయా మండపాలలో అమ్మవారి పూజ సామాగ్రి, చీరలు వేలం పాటలు నిర్వహించారు.అమ్మవారి పూజ సామాగ్రిని సొంతం చేసుకుందుకు భక్తులు వేలంపాటలో పోటాపోటీగా పాల్గొన్నారు.అనంతరం నిమజ్జన శోభాయాత్ర పట్టణంలోని పలు వీధుల గుండా వైభవంగా నిర్వహించారు.

## శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గ దేవి మండపం ఆద్వర్యంలో..

పట్టణంలోని 1 వ జోన్ శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గ దేవి మండపంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో భక్తులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి భజన, నామ సంకీర్తనలతో, మేళా తాళాలతో, నృత్యాలతో నయనానందకరంగా శోభయాత్రను నిర్వహించి సమీప గోదావరి నది తీరాలకు నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు అడిచెర్ల శంకరమ్మ - మొ%శీ%డి దంపతులు,వేముల లక్ష్మి, ఫనీశ్వర్, దాసి పద్మ - అశోక్,చింతల రమేష్ లు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 13

జగిత్యాల జిల్లా రాయికల్ రామాజీపేట గ్రామంలో తేదీ 12 10 2024 విజయదశమి రోజున సాయంత్రం వేములవాడ నరేష్ జిమ్మి చెట్టుకు కాపలాగా ఉండి జమ్మి పూజ అయ్యేంత వరకు జిమ్మీ ఆకు తెంపకూడదని అనగా వేల్పుల నవీన్, బద్దెనపల్లి సంజీవ్, పాలెపు గణేష్, జంగం ఉదయ్, బెక్కెం సుమంత్, పడిగల సన్నీ, కండ్లపల్లి వివేక్, అచ్చ వర్షిత్ అను వ్యక్తులు వేములవాడ నరేష్ ను ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టి కర్రలతో రాళ్లతో ఇష్టం వచ్చినట్లు కొట్టగా తనకు నోటి నుండి ముక్కు నుండి రక్తశ్రావం అయినదని మరియు తలకు ప్రక్కటెముకలకు బలమైన గాయాలు కాగా వేములవాడ నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని రాయికల్ పోలీస్ లు తెలిపారు.



# శ్రీ దుర్గా మాత అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 13 వార్త మిర్రర్ :దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని గాంధీ బజార్ లోని ఆర్య వైశ్య సంఘం వారు వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన శ్రీ దుర్గా మాత అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొని, వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌లి అనంతరం ఆర్య వైశ్య సంఘం వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.పట్టణంలోని 11వ వార్డు శివాజీ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.ఆ జగన్మాత ఆశీస్సులతో దేవరకొండ ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని ఆ కనకదుర్గమ్మ అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి మాత శరన్నవరాత్రులు శోభాయాత్ర

దేవరకొండ అక్టోబర్ 13 వార్త మిర్రర్ :శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో వాసవి మాత శరన్నవరాత్రులు ముగించుకొని ఉదయం 10 గంటలకు ధ్వజాఅవ రోహణము నిర్వహించి 11 గంటలకు దేవరకొండ పట్టణంలోని వాడ వాడలా డబ్బు వాయిద్యాలతో నృత్య ప్రదర్శనతో అమ్మవారి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. గాంధీ బజార్లో అమ్మవారి ప్రసాదం లడ్డూల వేలంపాట నిర్వహించారు మొదటి లడ్డు505116/బి 5 లక్షల 5వేల 116 రూపాయలు సాయి బాలాజీ డికార్డ్ గేటర్ కర్నాటి పురుషోత్తం అండ్ పార్ట్నర్ దక్కించుకోగా, రెండవ లడ్డు 401116/బి నాలుగు లక్షల ఒక వెయ్యి 116 లకు తవిడీ శెట్టి నరేష్ స్వాతి దంపతులు దక్కించుకున్నారు కలశం పాట కొండమల్లేపల్లి వాస్తవ్యులు హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారి జూలూరు సురేష్ భాగ్యలక్ష్మి ఆ లక్ష్మీదేవిని వేలంపాట ద్వారా 225116/బి 2లక్షల 2516 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు చిక్కోటి ప్రవీణ్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు మొగుళ్ళపల్లి ఉపేందర్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మన సంస్కృతి సాంప్రదాయాలు ఎల్లప్పుడూ ఇదే విధంగా ఉండాలని కొనియాడారు. మండల ఆర్య సంఘం అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రచార కమిటీ చైర్మన్ రాచమల్ల వెంకటేశ్వర్లు పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చిదేళ్ళ వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు షిరిడి సాయిబాబా ట్రస్ట్ చైర్మన్ ఇల్లెందుల శ్రవణ్ కుమార్ నీలా రవికుమార్ బెజవాడ శేఖర్ నీల హరిబాబు గోవింద సిద్దు లకుమారపు మల్లయ్య నీలా సంజీవ కుమార్ ఉప్పల శ్రీనివాసులు నేలాంటి ధనంజయ వనపర్తి మురళి మిడియాల వెంకటేశ్వర్లు గార్లపాటి దామోదర్ దాచేపల్లి రమేష్ వాసవి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా

## చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్

## ఘనంగా విజయదశమి వేడుకలు





మందమర్రి అక్టోబర్ 13: వార్త మిర్రర్ ప్రతినిధి మండలం,పట్టణంలో శనివారం విజయదశమి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండే భక్తులు ఆలయాల వద్ద వాహన పూజ చేసుకునేందుకు,పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాయంత్రం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన రాంలీల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సప్త వ్యసన రాక్షసుడి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రంగుల వెదజల్లే బాణసంచా కాంతులు, సప్త వ్యసన దిష్టిబొమ్మ దగ్ధం తదితర కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఆయన సతీమణి సరోజ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై, కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వారు స్థానిక వెంకటేశ్వర దేవాలయం తోపాటు ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా దసరా పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. కాగా దసరా పండుగ కావడంతో మద్యం,మాంసం అమ్మకాలు విపరీతంగా జరిగాయి. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

## కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్



పీ.ఏ.పల్లి అక్టోబర్ 13 వార్త మిర్రర్ ప్రజా సమస్యలపై బలమైన ప్రజా ఉద్యమాలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు.పీఏ పల్లి మండలం అజ్మాపురం సిపిఐ ఎం గ్రామ శాఖ ఏడవ మహాసభ కామ్రేడ్ వాస్కుల సుందరయ్య ప్రాంగణంలో మహాసభ ముందుగా అమరవీరుల నివాళులు అర్పించారు. అనంతరం శాఖ మహాసభలు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రజల బతుకులు మారటం లేదని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమస్యలు పెరిగిపోతూ ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామ మండల జిల్లా స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని కోరారు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యకర్తలు ఉద్యమాలు చేపట్టాలన్నారు మూడోసారి కేంద్రంలో అధికారంలోనికి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసి ప్రజల సంపదను పెద్దలకు ధారాధత్వం చేస్తున్నారని ఆరోపించారు కార్మిక రైతంగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వాటిని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను కొందరు చేతులు పెట్టి పేద ప్రజలను మరింత ఇబ్బంది పెట్టేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు దేశ సంపదను కాపాడడంతో పాటు ప్రజా సంక్షేమం కోసం అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టాలని కోరారు మహాసభ అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీ 11 మంత్ ఎన్నుకోవడం జరిగింది గ్రామ శాఖ కార్యదర్శిగా కంబాలపల్లి చిరంజీవి ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు వాస్కుల నరేష్ రాజేష్ రామాంజులు సతీష్ చంద్రయ్య ఈ దయ కృష్ణయ్య కనకమ్మ కేశవులు పాల్గొన్నారు.



# 10 రోజు ఘనంగా ముగిసిన శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఎల్బీనగర్, 13 అక్టోబర్ వనస్థలిపురం, సచివాలయ నగర్ కాలనీ లోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు పది రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. తిరుమల తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా జరిగిన ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. పదవ రోజు ఆదివారం శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, సువర్ణ పుష్పార్చన, అన్నదాన కార్యక్రమం, బ్రహ్మోత్సవాల ముగింపు ప్రసంగాలు, పాలకవర్గ కమిటీ సన్మాన కార్యక్ర మాల తో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ చైర్మన్ రంగినేని వెంకట్రావు, ఆలయ కమిటీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, కో చైర్మన్ కే ఎల్ గణపతి, వైస్ చైర్మన్ లు జగదీష్ కుమార్, బీవీ పాపారావు, కే. సత్తయ్య, కోశాధికారి శ్రీధర్, సహ కోశాధికారి రామలక్ష్మి, జాయింట్ సెక్రటరీ పి.శ్యామల, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సాంబ శివరావు, కార్యవర్గ సభ్యులు పి. సునీల్ కుమార్ గౌడ్, వెంకటేశ్వరరావు, టీవీ రమేష్ బాబు,అశోక్ కుమార్, సలహా దారులు యు. సూర్యనారాయణ, ఎస్.లక్ష్మీనారాయణ, ఈ.చంద్రశేఖర్ రెడ్డి, ఏం. జయ సూర్య, యు అనూప్ కుమార్ ల పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం చక్కటి ఏర్పాట్లను చేశారు.



# దేవరకొండ ఆర్టీసీ డిపో తెలంగాణలో మొదటి స్థానం

దేవరకొండ అక్టోబర్ 13 వార్త మిర్రర్

దేవరకొండ ఆర్టీసీ డిపో దసరా పండుగ సందర్భంగా మొదటి స్థానంలో నిలిచిందని దేవరకొండ ఆర్టిసి డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఒక ప్రకటన లో తెలిపారు. దేవరకొండ ఆర్టిసి డిపో ఈనెల 11న నడిపిన బస్సుల ద్వారా ఒక్కరోజే దేవరకొండ డిపో 35.86 లక్షలు అర్జించిందని వారు తెలిపారు. ఓ ఆర్ లో 118.90 తో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించినట్లు మేనేజర్ తెలియజేశారు. మొత్తంగా దేవరకొండ ఆర్టీసీ డిపో బస్సులు 46వేల 755 కిలోమీటర్లు నడిపి 51 వేల 750 ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేసినట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఆర్టీసీ ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.



# ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి

వార్త మిర్రర్ శంషాబాద్

శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు నీరటి తన్విరాజ్ ముదిరాజ్ ఆదివారం రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ని కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ధన్యవాదాలు తెలిపిన ప్రతి ఒక్కరు పాడిపంటలతో, ఆయు ఆరోగ్యాలతో, ఉండాలని దసరా పండుగ ఉండాలని అందరి ఇళ్లల్లో వెలుగులు నింపాలని కోరుకున్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటి సభ్యురాలు నీరటి తన్విరాజ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కే.చంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ దుర్గా మాత అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించిన.. పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతిదిని అక్టోబర్ 13

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయం లో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రులు ముగించుకొని మహిళా భక్తుల చేత ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించి అమ్మవారి నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్యా దంపతులు మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ లత దంపతులు బొబ్బిళ్ళ మురళి సంధ్య దంపతులు పాల్గొని అమ్మవారికి ఓడిబియ్యం పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మవారి చీర వేలంలో పాల్గొని చీరను తీసుకున్న భక్తులు చెరుకు లింగస్వామి గౌడ్ రమ్య దంపతులకు మున్సిపల్ చైర్మన్ దంపతులు పట్టుచీరని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ శ్రీలత, తూర్పాటి నరసింహ, దాచేపల్లి ప్రకాష్ గుప్తా,మోగదాల రమేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్, ఉప్పల కృష్ణ కుసుమ దంపతులు, దేవరపల్లి కరుణ, సామిడి రాఘవరెడ్డి గారు, ఎరుకల మల్లేష్ గౌడ్, వేముల నరసింహ, మోగుదాల వెంకటేష్ గౌడ్, మార సంగమేశ్వర్, ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ, అర్చకులు రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు..